ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 08-11-2025 సంపుటి : 1 సంచిక :142 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## మోడీ నా ప్రియ మిత్రుడు.. త్వరలో ఇండియాకు వెళ్తా

త్వరలోనే భారత పర్యటనకు వస్తానన్న ట్రంప్

ప్రధాని మోదీని గొప్ప వ్యక్తి అని, తన మిత్రుడని ప్రశంసలు

భారత్‌తో వాణిజ్య చర్చలు సానుకూలంగా ఉన్నాయని వెల్లడి



ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రియ మిత్రుడని.. త్వరలోనే ఇండియాకు వెళ్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.ఆయన వైట్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 2లో

## అది అమెరికా అజెండాతో నడుస్తోందని మండిపాటు!

పాకిస్థాన్ ఆంగ్ల పత్రిక 'ది ఫ్రాంటియర్ పోస్ట్'పై రష్యా ఆగ్రహం

పత్రికలో రష్యా వ్యతిరేక కథనాలు వస్తున్నాయని ఆరోపణ

అది పాకిస్థానీ పత్రిక కాదు, దాని హెడ్ ఆఫీస్ వాషింగ్టన్‌లో ఉందని వ్యాఖ్య



పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'ది ఫ్రాంటియర్ పోస్ట్'పై రష్యా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ పత్రిక రష్యాకు వ్యతిరేకంగా ఉద్దేశపూర్వకంగా కథనాలు ప్రచురిస్తోందని, దాని వెనుక అమెరికా అజెండా ఉందని సంచలన ఆరోపణలు చేసింది. మిగతా 2లో

## ఆఫ్ఘన్-పాక్ సరిహద్దులో కాల్పుల మోత.. ఐదుగురు పౌరుల మృతి

ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ సరిహద్దులో కాల్పుల కలకలం

తీవ్రంగా గాయపడిన మరో ఆరుగురు

టర్కీలో శాంతి చర్చలు జరుగుతుండగానే ఈ ఘర్షణ



ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు జరుగుతున్న తరుణంలోనే సరిహద్దుల్లో మిగతా 2లో

## పరకామణి కేసులో దోషులు జైలుకెళ్లక తప్పదు



- పరకామణి కేసు పై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- పరకామణి విషయంలో దోషులు జైలుకెళ్లక తప్పదని హెచ్చరించారు.
- దొంగను దాతగా చేశారని... దొంగతనాన్ని కానుకగా మార్చారని ఆరోపించారు.

పరకామణి కేసు పై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పరకామణి విషయంలో దోషులు జైలుకెళ్లక మిగతా 2లో

## ఆ పదం వింటే నరనరాన

# దేశభక్తి ఉప్పొంగుతుంది

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని గుర్తు చేసిన డిప్యూటీ సీఎం

ఏపీలో 'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం'

పైలెట్ ప్రాజెక్టుగా అడవి తల్లి బాట

స్వాతంత్ర్య పోరాటంలో రణనినాదంగా నిలిచింది

వందేమాతరం గేయానికి 150 ఏళ్లు.. ప్రతి ఒక్కరూ ఆలపించాలి

రూ. 200 కోట్ల పనులకు శ్రీకారం

బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గేయం దేశానికి స్ఫూర్తినిచ్చిందని వెల్లడి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు.

అసలు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని రహదారులు ఉన్నాయి? అవి ఎలా ఉన్నాయి? అనే వివరాలు కూడా ప్రతి ఒక్కరికీ తెలియాలన్నారు.

కొత్త రహదారి నిర్మిస్తే అందుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులోకి రావాలని స్పష్టం చేశారు.

క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని, రహదారులను మెరుగుపరచుకునేలా ఈ సాంకేతికత ఉండాలన్నారు.

ఈ విధంగా జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంను త్వరితగతిన అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.

పల్లె ప్రజలకు నాణ్యతతో కూడిన స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాలన్నదే తన ముందున్న ప్రధాన లక్ష్యమని గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

తన ప్రతి అడుగూ ఆ దిశగానే ఉంటాయని తెలిపారు. జల్ జీవన్ మిషన్, పల్లె పండగ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలని స్పష్టం చేశారు.



భరత భూమిని కీర్తిస్తూ సాగిన వందేమాతర నినాదం బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతర గీతం నుంచి గ్రహించబడింది. 1987, నవంబరు 7న రచించిన ఆ గీతం నేటికి 150 ఏళ్ళు పూర్తి చేసుకుంటోంది. తొలిసారి ఆనంద్ మఠ్ నవలలో ప్రచురితమైంది.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మిగతా 2లో

## 'అందుకే మా నేతలను ప్రభుత్వం టార్గెట్ చేస్తుంది'



- విశాఖ కూటమి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే తమ నేతలను టార్గెట్ చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్నాథ్ ధ్వజమెత్తారు.
- ఏపీలో అసలు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి వీల్లేదు అనేలా ఉందని మండిపడ్డారు.
- 'రాష్ట్రంలో హత్యలు, దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయి.

విశాఖ కూటమి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే తమ నేతలను టార్గెట్ చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్నాథ్ ధ్వజమెత్తారు. ఏపీలో అసలు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి వీల్లేదు అనేలా మిగతా 2లో

## జగన్ తెచ్చిన కాలేజీలపై

# కక్ష సాధింపు తగదు

ఆ నిర్ణయం వెనక్కి తీసుకునేదాకా ఉద్యమం

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న వైసీపీ

ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా నిరసన ర్యాలీలకు నిర్ణయం

కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి పిలుపు

నిరసన ర్యాలీల పోస్టర్‌ను విడుదల చేసిన నేతలు



రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ ఆందోళనలకు పిలుపునిచ్చింది. కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మిగతా 2లో

## రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఒక మహిళ స్వేచ్ఛగా ఆయనను ప్రశ్నించింది



మీరు కుళాయి ఏర్పాటు చేయిస్తానని హామీ నెరవేర్చలేదని మహిళ నిలదీసిందని గుర్తు చేసుకున్న ప్రియాంక

దేశ ప్రధానితో ఒక గ్రామ మహిళ అలా మాట్లాడిందని వ్యాఖ్య

ఈరోజు అలాంటి పరిస్థితి లేదని, ప్రతి ఒక్కరు భయపడాల్సి వస్తోందన్న ప్రియాంక గాంధీ

తన తండ్రి రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలందరికీ అందుబాటులో ఉండేవారని, మిగతా 2లో

## శ్రీచరణి సాధించిన ఘనత

# భారత మహిళల శక్తికి నిదర్శనం

సీఎం చంద్రబాబును కలిసిన టీమిండియా క్రికెటర్ శ్రీచరణి

అమరావతిలోని నివాసంలో ఘనంగా సత్కరించిన సీఎం, మంత్రి లోకేశ్

శ్రీచరణితో పాటు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా భేటీ

భారత మహిళల సత్తా చాటావంటూ శ్రీచరణిని అభినందించిన సీఎం

శ్రీచరణికి గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం



ప్రపంచకప్‌లో 14 వికెట్లతో సత్తా చాటిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ భారత మహిళల క్రికెట్ జట్టు సగర్వంగా నిలిచిన ప్రపంచకప్ విజయంలో మిగతా 2లో

## రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి ఎలా వస్తారు?



- కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగిందన్న మంత్రి
- కాంగ్రెస్ అంకురార్పణ చేసినందు వల్లే లక్షలాది మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పని చేస్తున్నారని వ్యాఖ్య
- కేటీఆర్ సెంటిమెంట్‌ను నమ్మి మోసపోతే ఇబ్బంది పడతారని ప్రజలకు హెచ్చరిక

గత రెండేళ్లుగా అసెంబ్లీకే రాని కేసీఆర్ రాబోయే మూడేళ్ల తర్వాత అధికారంలోకి ఎలా వస్తారని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. మిగతా 2లో

## టీడీపీ సానుభూతిపరుల

# ఓట్లు బీఆర్ఎస్‌కే

గ్రహణం వీడాలి.. కేసీఆర్ రావాలి: కేటీఆర్

జూబ్లీహిల్స్ ఫలితం.. ప్రభుత్వంపై రెఫరెండమే

కాంగ్రెస్ ఓడిపోతుందని రేవంత్ భయం

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపైప్రజల కోపం బయటపడుతోంది

రాష్ట్రానికి, హైదరాబాద్‌కు కాంగ్రెస్ పాలన గ్రహణంలా పట్టిందన్న కేటీఆర్

తమ పదేళ్ల పాలనలో హైదరాబాద్ అభివృద్ధి అప్రతిహతంగా సాగిందని వెల్లడి

రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నగరం కీర్తి మసకబారిందని విమర్శ

అందుకే ముఖ్యమంత్రి అయి ఉండీ గల్లీల్లో తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు

అసలు ఇప్పుడున్నది కల్తీ కాంగ్రెస్

బీజేపీతో కలిసి పనిచేస్తోంది

బానిసకే బానిస అన్నట్టు రేవంత్ పరిస్థితి

కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కలిసి బీజేపీ అభ్యర్థిని బకరా చేస్తారు

కవిత అప్పుడు మా పార్టీలో ఉండేది.. ఇప్పుడు కాదు

బీఆర్ఎస్ మరింత ఎక్కువ మెజారిటీతో గెలుస్తుంది

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు.

రాష్ట్రానికి, ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి పట్టిన గ్రహణం వీడాలంటే మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ఆయన ఆకాంక్షించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి, ప్రత్యేకంగా మిగతా 2లో

"బీజేపీ ఒక్క సమస్యపై అయినా పోరాటం చేసిందా? బీజేపీ జైల్లో పెట్టినది మా నాయకులను. మా నాయకురాలు కవిత మీదే ఈడీ దాడులు జరిగాయి. అప్పుడు ఆమె మా నాయకురాలు. ఇప్పుడు కాదు. మరి పొంగులేటి మీద ఈడీ దాడులు జరిగితే కిషన్‌రెడ్డి ఒక్క మాట కూడా మాట్లాడలేదు.



## రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టింది.. అందుకే ప్రజలను భయపెడుతున్నాడు



- కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యకపోతే పథకాలు ఆపేస్తామని అనడానికి రేవంత్ రెడ్డి అయ్య జాగీరా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు.
- రేవంత్ రెడ్డి ఇంట్లో నుంచి డబ్బులు ఇస్తున్నాడా లేదా ఆయన నాయన డబ్బులు ఇస్తున్నాడా అని మండిపడ్డారు.

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యకపోతే పథకాలు ఆపేస్తామని అనడానికి రేవంత్ రెడ్డి అయ్య జాగీరా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఇంట్లో నుంచి మిగతా 2లో

# శ్రీకాళహస్తి మొత్తం సంప్రోక్షణ జరిపినా...
# కూటమి ప్రభుత్వ పాపాలకు సరిపోదు

**- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం**

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం

శ్రీకాళహస్తిలో నిన్నటి దినం అర్ధనారీశ్వర టెంపుల్ వద్ద మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మరియు మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు మరియు ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు దర్శనానికి వెళ్ళగా అక్కడ దేవాలయం వద్ద బురదమయమైపోడాన్ని చూసి చలించిపోయి, మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఈవో గారిని ఉద్దేశించి సమస్యను వెంటనే పరిష్కరించాలని, అక్కడ భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా దర్శన భాగ్యం కల్పించాలని మీడియా ద్వారా తెలియజేస్తే...అందుకు కూటమి నాయకులు వెంటనే స్పందించి మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి గురించి వ్యంగంగా మాట్లాడడం వారి అజ్ఞానానికి పరాకాష్టగా వైఎస్ఆర్ యువజన కాంగ్రెస్ తెలియజేస్తుంది ఒక అధికారికి వ్యవహారాన్ని తెలియజేసినప్పుడు ఆ సమస్యను 24 గంటల్లో స్పందించకపోతే ధర్నా చేస్తానని చెప్పి మా నాయకుడు తెలియజేస్తే 12 గంటల్లోనే అధికారి స్పందించి అక్కడ డోజర్ తో శుభ్రపరచి మట్టిని ఫిల్ చేసి రోల్ చేయడం జరిగింది ఇప్పుడు భక్తులకి సౌకర్యవంతంగా ఉంది అధికారి డ్యూటీ అధికారి చేస్తే మధ్యలో కూటమి నాయకులు పదవులు వస్తాయని పనులు వస్తాయని లేదా దళారీల్లో వాటా వస్తుందని ఎంతెంత దంచిన అంతే కూలి అనేది శ్రీకాళహస్తి మీ నాయకుడు పరిస్థితి పంచేదానికి ఏమీ లేదు అనేది మీకు తెలుసు మాకు తెలుసు ఎగిరి ఎగిరి పడిన అంతే కూలి ఎగరకుండా దంచిన అంతేకూలి ఈ విషయాన్ని ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్తించాలా ట్రస్ట్ బోర్డు నియామకంలోనే మీ అందరి అడ్రస్ గల్లంతయింది శ్రీకాళహస్తి ప్రజలందరికీ ఆ విషయం అర్థమైంది మా నాయకుడి గురించి భాష గురించి అవాక్కులు



చవాకులు ఆపండి హావభవాల గురించి ప్రస్తావించే నైతిక హక్కు మీకు ఎవరికి లేదు సాంప్రదాయ దుస్తులు ధరించాలన్నది ఆ విధానం తీసుకొచ్చినది మా మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మీకు చేతనైతే అభివృద్ధి జరపండి చూపండి అంతేగాని ఎవరు మెప్పు కోసమో ఎవరు ఎవరి స్వలాభం కోసమో భజనలు చేస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం చూస్తూ ఊరుకోదు ఇది మా హెచ్చరిక బిజెపి నాయకులు జనసేన నాయకులు టిడిపి నాయకులు ఇప్పటికే మూడు కుర్చీలు మూడు ముక్కలాటలు శ్రీకాళహస్తి ప్రజలందరూ చూస్తున్నారు ఇక ఈ ఈఓ గారికి స్పందించి సమస్యను పరిష్కరించినందుకు మీడియా ద్వారా ధన్యవాదాలు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలియజేస్తుంది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి కంఠా ఉదయ్ కుమార్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సురా సురేష్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముని కృష్ణారెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ జయ కృష్ణారెడ్డి ట్రస్ట్ బోర్డ్ మాజీ మెంబర్ మున్న రాయల్ , జూమ్లేష భాయ్ పజిల్ బై గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా..భక్తుల పక్షాన నిలవండి - పుణ్యం వస్తుంది

**- శ్రీకాళహస్తి ఆలయ మాజీ పాలక మండల సభ్యులు “ సాధన మున్నా రాయల్**

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం

శ్రీకాళహస్తికి అనుబంధ ఆలయమైన అర్ధనారీశ్వరుని ఆలయం నందు కార్తీక పౌర్ణమి రోజున, ఆలయ అధికారులు భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించక పోవడం పట్ల మా నాయకుడు బియ్యపు మధుసూదన్ రెడ్డి భక్తులు పడే సమస్యలను ఆలయ కార్య నిర్వహణ అధికారికి మరియు అధికారపక్ష పార్టీలకు తెలియపరిస్తే, జాగ్రత్తపడి



భక్తుల కోసం సరైన సౌకర్యాలు కల్పిస్తారేమోనని భక్తుల పక్షాన మాట్లాడగా, దానికి అధికార పార్టీ నాయకులు, సమస్యలు సరి చేసుకుని భక్తులు పక్షాన నిలవాల్సింది పోయి.. ఆలయ అధికారులకు మద్దతుగా నిలవడం విడ్డూరంగా ఉందని, శ్రీకాళహస్తి ఆలయ ధర్మకర్తల మాజీ పాలక మండల సభ్యులు సాధన మున్నా రాయల్ వాపోయారు. ఇంకా ఆయన మాట్లాడుతూ “ కార్తీక పౌర్ణమి లాంటిపండుగ రోజు వేలాది మంది భక్తులు రానున్నారనే విషయం ముందుగానే తెలుసు కదా, వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తూనే ఉన్నానో, ఆలయ అధికారులు ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా బాధ్యతారహితంగా విడ్డురంగా ఉందన్నారు.

దీనికి వంక పాడుతూ అధికార పార్టీ నాయకులు కూడా భక్తుల పక్షాన నిలవకుండా, ఆలయ అధికారులకు మద్దతుగా “ వాన వస్తే నీళ్లు వస్తాయని, వాన వస్తే కరెంటు పోతుందని దానికి ఆలయ అధికారులు ఏం చేస్తారని బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సిగ్గుచేటుగా ఉందన్నారు. ఆలయ అధికారులు కార్తీక పౌర్ణమి నాడు పెద్ద ఎత్తున భక్తులు వస్తారని అంచనా వేసి, వాన వస్తే చేయాల్సిన ఏర్పాట్లు, కరెంటు పోతే తీసుకోవాల్సిన ముందస్తు ప్రత్యామ్నాయ సదుపాయాలు ఏర్పాటు చేయాలని, కానీ ఇవేవీ చేయకుండా ఈవో తమ బాధ్యతలను విస్మరించారని తీవ్రంగా మండిపడ్డారు. ఈ ఘటనపై ఆలయ ఈవో భక్తులకు, ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని, భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యం జరగకుండా చర్యలు తీసుకోవాలి” అని కోరారు.

# శ్రీకాళహస్తి బాలికల ఉన్నత పాఠశాలలో అంగరంగ వైభవంగా 150వ వందేమాతరం గేయం వేడుకలు

**- నేటికి వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తి... శ్రీకాళహస్తిలో ఘనంగా వేడుకలు**

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఈ రోజు శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఉదయం 10.00 గంటలకు ఘనంగా వందేమాతరం గేయం 150 సంవత్సరాలు అయిన సందర్భంగా ప్రధానోపాధ్యాయరాలు కె.సుచరిత నేతృత్వంలో మరియు బీజేపీ నేతలు జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం



సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జీవి అమర్నాథ్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీపురం సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ రోజు కేంద్ర ప్రభుత్వం సూచనలు మేరకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వందేమాతరం 150 వసంతాలు వేడుకలు నిర్వహించడం జరిగినది. విద్యార్థినుల చేత వందేమాతరం పూర్తి గీతాన్ని పాడించి, స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయాలని ప్రతిజ్ఞ చేయించి, కరపత్రాలను స్వీకరించడం జరిగినది. వందేమాతరం గీతం జాతీయ ఉద్యమానికి సంబంధించి ప్రత్యేక స్థాయిలో స్ఫూర్తి నిచ్చిందని వక్తలు వెల్లడించారు. ఈ వందేమాతరం గీతాన్ని 1875 నవంబరు 7 వ తేదీన బంకించంద్రఛటర్జీ రచించారని, వందేమాతరం అంటే మాతృభూమికి నమస్కారం అని అర్థమని ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జీవి అమర్నాథ్, శ్రీపురం సుధాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సుచరిత, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జీవి అమర్నాథ్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీపురం సుధాకర్ తో పాటు ఉపాధ్యాయబృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడమే ఎమ్మెల్యే ఆశయం : బొజ్జల బృందమ్మ



మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

తొట్టంబేడు, నవంబర్ 7 (గాయత్రి వార్తలు): రిపోర్టర్ : రంజిత్

తొట్టంబేడు మండలంలోని రౌతు సూరమాల గ్రామంలో గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు దాదాపు రూ.11 లక్షల వ్యయంతో ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ రోజు నూతనంగా ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను బొజ్జల బృందమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ, “గతంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గారు శ్రీకాళహస్త నియోజకవర్గంలో పేద ప్రజలకు మంచినీటిని అందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారు. అదే దారిలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుండి పనిచేస్తూ ప్రతి ఇంటికీ శుద్ధజలాన్ని అందించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారు” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావిళ్ల మునిరజా నాయుడు, కొన్నలి రమేష్, రామానాయుడు, ప్రతాప్ రెడ్డి, శంకర్ నాయుడు, రత్నయ్య, సర్పంచ్ రాజా రెడ్డి, వేణు, తిరుపాల్, శ్రీను, సుమతి, కుమారి,

# కార్యకర్త దుఃఖసమయంలో తోడుగా నిలిచిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి,నవంబర్ 7, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్



మల్లవరం గ్రామపంచాయతీ పరిధిలోని సుబ్బయగుంట గ్రామానికి చెందిన ఐటీడీపీ సోషల్ మీడియా యాక్టివ్ కార్యకర్త కిరణ్ కుమార్ సతీమణి చిత్ర ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ వార్త తెలుసుకున్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి స్వయంగా కిరణ్ స్వగృహానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సతీమణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వారికి ధైర్యం చెప్పి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించారు.

# శ్రీకాళహస్తి శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో వందేమాతర గేయ 150వ వార్షికోత్సవం



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం

శ్రీకాళహస్తి లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో ఈరోజు వందేమాతర గేయ 150వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎంఈఓ శ్రీ బాలయ్య,రిటైర్డ్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ శ్రీమతి తారాలక్ష్మీ ముఖ్య అతిథులు గా హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు.దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు శ్రీమతి శైలజ మరియు శ్రీమతి ప్రజ్ఞ, పాఠశాల అధ్యక్షులు శ్రీ భక్తవత్సలయ్య ,ప్రెసిడెంట్ శ్రీ కె.వి.ఎస్.వర్మ ,సెక్రటరీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రముఖులు వందేమాతర గేయ చారిత్రక ప్రాధాన్యం, దేశభక్తి ప్రేరణ, మరియు విద్యార్థుల్లో దేశసేవా స్ఫూర్తి పెంపొందించే అవసరం పై ప్రసంగించి విద్యార్థులను ప్రేరేపించారు.

# పాఠశాల విద్యార్థుల ఆటో ప్రమాదం ౹ తల్లిదండ్రులు, అధికారులు అప్రమత్తం కావాలి అని ప్రజల విజ్ఞప్తి

శ్రీకాళహస్తి, నవంబర్ 7, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్

విద్యార్థులను పాఠశాలకు తరలించే ఆటో అదుపుతప్పి కాలువలో పడిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థుల ఆటో జయరాం రావు వీధిలోని బాలాజీ స్కూల్ సమీపంలోని సైడ్ కాలువలోకి దిగిపోయినది అయితే పక్కన గోడ ఉండడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదని తెలుస్తున్నది. స్థానికులు వెంటనే స్పందించి ఆటోలో విద్యార్థులను కిందకు దింపి ఆటోని కూడా సరిచేసి పంపినట్లుగా తెలుస్తుంది. అయితే ఆ సమయంలో ఆటోలో నలుగురు విద్యార్థులు ఒక అధ్యాపకురాలు ఉన్నట్లు సమాచారం. ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు స్పందించే కన్నా ఇలా కాలం చెల్లిన ఆటోలలో ప్రైవేటు, ప్రభుత్వపు పాఠశాలలో చదివే విద్యార్థులు ఎవరు వస్తున్నారని తెలుసుకొని ఆ డ్రైవర్లకు తగు జాగ్రత్తలు తీసుకొని ఆటోలను నడిపేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అయితే తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను పాఠశాలకు ఆటోలో పంపేటప్పుడు ఆటో కి ఫిట్నెస్ ఉందా ఆ డ్రైవర్ ఎలాంటి వారు అని తెలుసుకుని పంపాలని తెలిపారు.

# కళత్తూరు ప్రజలను పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్: మునిరత్నం



కెవిబి పురం మండలంలో రాయలచెరువుకు గండి పడి కళత్తూరు హరిజనవాడ మరియు కళత్తూరు సెంటర్ నందు, పంట పొలాలు, ఇళ్లు, పశువులు, వాహనాలు వరదల్లో కొట్టుకుపోగా వారిని పరామర్శించి గ్రామ ప్రజలకు మరియు రైతులకు ప్రభుత్వం క్షణమే సహాయం చేసేలా చూడాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ ని కోరారు.పూర్తి వివరాలకు వెళ్లినట్లయితే శుక్రవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, మరియు ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి కె.వి.బి పురం మండలంలోని ఐదు గ్రామాల్లో పర్యటించారు. ప్రభుత్వం తరపున అక్కడ ఉన్న ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, అధైర్య పడద్దని భరోసా కల్పించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్

శ్రీకాళహస్తి,నవంబర్ 7, గాయత్రి వార్తలు రిపోర్టర్ : రంజిత్



తాటిపర్తి దశరథరెడ్డి కుమారుడు జీవన్ రెడ్డి,శేఖర్ రెడ్డి కుమార్తె పూజిత వివాహ రిసెప్షన్ కి శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# అంతమవుతున్న అవెన్యూ ప్లాంటేషన్





- అక్రమంగా తరలిపోతున్న కలప పట్టించుకోని అధికారులు
- చోద్యం చూస్తున్న ప్రజాప్రతినిధులు



**నవంబర్ 7 (గాయత్రి వార్తలు):** అధికారుల అనాలోచిత నిర్ణయం పుణ్యమా అని ప్రభుత్వ ఆస్తులు దుర్వినియోగం పాలవుతున్నాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి నాటిన పచ్చదనం కాస్త అక్రమార్కులకు వరంగా మారింది. స్వార్థపూరిత వ్యాపారులకు జేబులు నింపుతున్న సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో అవెన్యూ ప్రాంటేషన్ లో భాగంగా రోడ్లకు ఇరువైపులా లక్షాధి రూపాయలు వెచ్చించి మొక్కలు నాటి వాటికి సంరక్షణ చేసి అవి పెరిగే విధంగా చర్యలు చేపట్టిందే ప్రభుత్వం. అయితే ఇటీవల ఆర్డిఎస్ఎస్ పథకంలో భాగంగా విద్యుత్ స్తంభాలు వేస్తుండడంతో విద్యుత్ కాంట్రాక్టర్ విద్యుత్తు లైను కింద ఉన్న చెట్లను కాస్త నరికి వేస్తున్నారు. అయితే కాంట్రాక్టర్ ఆ చెట్లను వ్యాపారులకు విక్రయిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. దీంతో చెట్లు నరికిన వెంటనే అక్రమార్కులు కాస్త ఆ చెట్లను ట్రాక్టర్లలో వేసి తరలించకపోతున్నారని పలువురు బాహటంగా చెబుతున్నారు. అయితే ఈ చెట్లను విద్యుత్ కాంట్రాక్టర్ విక్రయిస్తున్నారని దాంతో కొనుగోలుదారు చెట్లను నరికిన వెంటనే తరలించకపోతున్నారని ఆరోపణలు లేకపోలేదు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం వెలుగు అటవీ శాఖ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షాధి రూపాయలు వెచ్చించి రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటించారు. అయితే ఆ చెట్లు కాస్త భారీ వృక్షాలుగా మారిన అనంతరం ఆర్డిఎస్ఎస్ ద్వారా విద్యుత్తు లైను ఏర్పాటు కోసం నరికి వేస్తున్నారు. కోనాం నుండి సిరిజం వరకు 120 చెట్లను నరికి వేయగా అవి అక్రమార్కుల జేబులో కాసులు నిండిపోగా తాజాగా సిరిజ నుండి అప్పలరాజు పురం వైపు ఉన్న చెట్లను కాస్త నరికి వేస్తున్నారు. చెట్లు నరికిన వెంటనే ట్రాక్టర్ల ద్వారా తరలించకపోతున్నారు. అయితే ఈ చెట్లను విద్యుత్ శాఖ సిబ్బంది కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో నరికి వేయగా ఆ చెట్లను ఎవరు తరలించకపోతున్నారు ఎందుకు తరలించకపోతున్నారు అనే విషయాన్ని అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఒక్కొక్క మొక్క నాటి సంరక్షించేందుకు కుమారు 350 రూపాయలు వెచ్చించినట్లు అధికారులు తెలుపుతున్నారు. ఈ లెక్కన ఎన్ని లక్షల రూపాయలు వృధాగా పోతున్నాయో అంత చిక్కడం లేదు. ఈ విషయమై విద్యుత్ కాంట్రాక్టర్ను విలేకరుల ప్రశ్నించగా చెట్లను నరికి వేస్తున్నామని అవి ఎవరు తరలించకపోతున్నారో తెలియదని చెప్పడం గమనార్హం. అయితే ఇదే విషయాన్ని విద్యుత్ శాఖ చీడికాడ మండల అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్ వెంకట్రావు వద్ద విలేకరులు ప్రస్తావించగా చెట్లను తొలగించడమే తమకు తెలుసని అవి ఎవరు తరలించకపోతున్నారో ఎందుకు తరలించబోతున్నారు తెలియదని చెప్పడం విశేషం. ఈ సమస్యపై అటవీశాఖ అధికారులను సంప్రదించేందుకు పలుమార్లు ఫోన్ చేసిన స్పందించకపోవడం విశేషం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ నిధులు వెచ్చించి నాటిన పచ్చదనాన్ని విద్యుత్ శాఖ నరికి వేయగా వాటిని అక్రమంగా తరలించకపోయి విక్రయించి జేబులు నింపుకున్న సంఘటనపై అధికారులు విచారించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

# ఆర్టీవో కార్యాలయంలో ఘనంగా వందేమాతరం గీత దినోత్సవం



**నవంబర్ 7 (గాయత్రి వార్తలు):** కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి వారి కార్యాలయం లో ఆర్టీవో టీవీ నాగలక్ష్మి ఆధ్వర్యంలో వందేమాతర గీతం రూపుదిద్దుకొని 150 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఈరోజు ఉదయం 10 గంటలకు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి వారి కార్యాలయంలో వందేమాతర గీతం ఆలపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టీవో శ టీవీఎన్ లక్ష్మీ మాట్లాడుతూ ఈ గీతం మొదట 1875 నవంబర్ 7న స్వతంత్రంగా రాయబడిందని, తరువాత 1882లో బంకించంద్ర చటర్జీ రచించిన ప్రసిద్ధ బెంగాలి నవల "ఆనందమఠం" లో భాగంగా ప్రకటించబడిందని, భారత స్వాతంత్ర సంగ్రామంలో ఈ పాట దేశభక్తులకు రణన్నినాదంగా గొప్ప స్ఫూర్తినిచ్చే కేంద్రంగా నిలిచిందని, అదేవిధంగా 1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గీతాన్ని మొదటిసారిగా ఆలపించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు ఎం వి ఐ శ్రీ జే అనిల్ కుమార్ మాట్లాడుతూ క్లుప్తంగా చెప్పాలంటే వందేమాతరం కేవలం ఒక పాట కాదు అది భారత స్వాతంత్రాన్ని సాధించడంలో ప్రజలను ఏకతాటిపై నడిపించిన ఓ శక్తివంతమైన నినాదం అని తెలియజేశారు. బ్రిటిష్ పాలనలో, ఈ పాట ప్రతిఘటన స్ఫూర్తిని మేల్కొల్పడంలో కీలక పాత్ర పోషించింది. వందేమాతరం ఉచ్చారణ లెక్కలేనన్ని భారతీయుల హృదయాలను కదిలించింది, లక్షలాది మంది దేశ స్వాతంత్ర్య పోరాటంలో చేరడానికి మరియు వేలాది మంది తమ ప్రాణాలను త్యాగం చేయడానికి ప్రేరణనిచ్చింది. . ఈ గీతం రచనకు 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఈరోజు దేశవ్యాప్తంగా ఈ గీతాన్ని అందరూ ఆలపించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది మరియు గౌతమీ స్కూల్ విద్యార్థులు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసం, కెరీర్ అభివృద్ధి పైన అవగాహన






**నవంబర్ 7 (గాయత్రి వార్తలు):** కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) శుక్రవారం సెట్నెల్ (శిక్షణ, ఉపాధి మరియు ప్రమోషన్ సొసైటీ) ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా వారి ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం మరియు కెరీర్ గైడెన్స్ అంశం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తు పట్ల అంకితభావంతో ఉండాలని, ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని, సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వారి లక్ష్యాలను ఆదర్శంగా తీసుకొని జీవితాన్ని మెరుగుపరుచుకోవాలని ఉద్బోధించారు. సెట్నెల్ సీఈవో నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సమాజంలో ఉన్నటువంటి దుష్ప్రభావాన్ని గమనించి వాటికి దూరంగా ఉండాలని, మంచి ఆలోచనలని గొప్ప వ్యక్తుల యొక్క చర్యలని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. తమ సంస్థ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అనేక రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని వాటిని వినియోగించుకొని బంగారు భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవాలని కోరారు. సెట్ నెల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు విజేతల యొక్క గాధల్ని చదివి స్ఫూర్తి పొందాలని, కళాశాల అధ్యాపకులు ఇచ్చే సూచనలను తప్పక పాటించాలని తెలియజేశారు. సెట్నల్ సూపరింటెండెంట్ గయాజ్ అహ్మద్ మాట్లాడుతూ యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ పోటీ పరీక్షలకు ఏ విధంగా తయారు కావాలి, విద్యార్థినీ విద్యార్థులు వాటి పోటీని ఎదుర్కొనే విధంగా ఎలా ఉండాలి అనే విషయాన్ని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. తదుపరి అక్టోబర్ 23 న జిల్లా స్థాయిలో జరిగినటువంటి యూత్ ఫెస్టివల్ లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రావినూతల మహేష్ మరియు చదలవాడ జైస్పాల్ కు బహుమతులు అందించి రాష్ట్రస్థాయిలో కూడా బహుమతి సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా యూత్ ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులు టి .సంధ్య కటారి శివకుమార్ లకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి. రాజగోపాల్, రత్న కరుణ కుమార్, డాక్టర్ ఎన్వి శ్రీహరి, డాక్టర్ ఎన్ తిరుపతి స్వామి, డాక్టర్ ఐ అనూష బ్రహ్మయ్య పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో వందేమాతర దినోత్సవం




**నవంబర్ 7 (గాయత్రి వార్తలు):** స్వాతంత్రోద్యమ సమయంలో భారతదేశ ప్రజలందరినీ ఏకతాటిపై తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషించిన భారతదేశ జాతీయ గీతం అయిన వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కందుకూరు డిఎస్పి సిహెచ్.వి.బాలసుబ్రమణ్యం కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్.అన్వర్ బాషా కందుకూరు పట్టణ యస్.ఐ పులి శివ నాగరాజు కందుకూరు బాలుర బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కందుకూరు డి.యస్.పి సిహెచ్.వి. బాలసుబ్రహ్మణ్యం రేపటి పౌరులు అయిన నేటి బాలలకు వందేమాతరం గీతం యొక్క ప్రాముఖ్యతను వివరించి వారిలో జాతీయతా భావాన్ని పెంపొందించారు. వందేమాతరం గీతం యొక్క స్ఫూర్తితో బాలలందరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు.

# క్లీనర్స్ వాహనాలు నడపరాదు

- డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్

**నవంబర్ 7 (గాయత్రి వార్తలు):** లారీ డ్రైవర్లు కేనర్లకు వాహనాలు నడిపేందుకు అవకాశం కల్పించరాదని కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆదేశించారు. శుక్రవారం లారీ అసోసియేషన్ సభ్యులతో డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ కనిగిరిలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీలకు తప్పనిసరిగా ఫిట్నెస్ సర్టిఫికెట్, డ్రైవర్లకు హెవీ లైసెన్స్ సర్టిఫికెట్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. క్లీనర్స్ కి వాహనాలు ఇవ్వొద్దన్నారు. మళ్లీ 20 రోజుల్లో తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు.

# వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగవీటి నరేంద్ర ను మర్యాద పూర్వకంగా కలిసిన దామిశెట్టి.

**కావలి: గాయత్రి వార్తలు**
**కిషోర్ రిపోర్టర్ దాసరి**



వైఎస్సార్సీపీ ఇంటిలెచువల్ ఫోరం రాష్ట్ర ప్రధనకార్యదర్శి దామిశెట్టి సుధీర్ నాయుడు వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగవీటి నరేంద్ర ని మర్యాద పూర్వకంగా విజయవాడ లోని తన కార్యాలయంలో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా సుధీర్ నాయుడు మాట్లాడుతూ నరేంద్ర తో పార్టీ బలోపేతానికి కలసికట్టుగా చేయవలసిన కృషి గురించి, అదేవిధంగా సామాజికంగా కాపు లకు అండగా ఉండటం తద్వారా వారిని పార్టీ కి దగ్గరచేసి రాబోయే 2029 ఎలక్షన్ లలో వై యస్ జగన్ మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి ని చేయటానికి మనవంతు చేయవలసిన కృషి గురించి చర్చించటం జరిగింది అని తెలియచేశారు. తదనంతరం వంగవీటి నరేంద్ర సీనియర్ కాపు నాయకులు దామిశెట్టి శ్రీనివాస నాయుడు పరమపదించిన నాడు అనివార్య కారణాల వల్ల రాలేకపోయా నని కుటుంబ సభ్యులు అందరూ ధైర్యంగా ఉండాలని తన సంతాపాన్నివ్యక్తం చేశారు అని తెలిపారు

# ఆలయాభివృద్ధిపై చర్చించిన చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్





**తిరుపతి, నవంబర్ 7 (గాయత్రి వార్తలు):**
**రిపోర్టర్: రంజిత్**

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలక మండలి చైర్మన్గా ఎన్నికైన అనంతరం, శ్రీ కొట్టే సాయి ప్రసాద్ తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలు మరియు స్వామివారి చిత్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కి అందజేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి, యాత్రికుల సౌకర్యాల మెరుగుదల, జిల్లా స్థాయి సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేయాలని, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించడంలో జిల్లా అధికారుల సహకారం అవసరమని చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ గారు పేర్కొన్నారు.